## భారతదేశ ఉనికి - నిమ్నోన్నతాలు

# భారతదేశ ఉనికి

గోళాకారంగా వుండే భూమికి నమూనా" గ్లోబు". గ్లోబు పై ఒక ప్రదేశం ఎక్కడ వుందో చెప్పడాన్ని "ఉనికి" అంటారు . ఇది మీకు అర్థం కావాలంటే ముందుగా మీకు క్రింది ఇచ్చిన అంశాల గురించి తెలియాలి.

. **భూమధ్య రేఖ** : గోళాకారంగా వున్న భూమికి మధ్యగా భూమి చుట్టూ గీయబడిన అతి పెద్ద వృత్తాన్ని "భూమధ్య రేఖ " అంటారు .

. **అక్షాంశాలు** : భూమధ్యరేఖకు సమాంతరంగా ఒక డిగ్రీ తేడాతో భూమి యొక్క ఉత్తర దక్షిణ ధృవాల వరకూ గీయబడిన ఊహ రేఖలను "అక్షాంశాలు" అంటారు . వీటినే సమాంతర రేఖలు అంటారు . మొత్తం అక్షాంశాలు భూమధ్యరేఖతో కలిపి 181.

. **ఉత్తరార్ధ గోళం** : భూమధ్యరేఖకు ఉత్తరంగా వున్న అర్ధగోళాన్ని "ఉత్తరార్ధ గోళం" అంటారు . దీనిలో 90 అక్షాంశాలుంటాయి . వీనిని ఉత్తర అక్షాంశాలు

Scanned with CamScanner

అంటారు .ఈ అర్ధగోళంలో ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా ఖండాలు ఉన్నాయి.దక్షిణ అమెరికా ఉత్తర భాగం-ఆఫ్రికా మధ్య భాగం గుండా "భూమధ్యరేఖ" పోతుంది.

🌲.**దక్షిణార్ధ గోళం :** భూమధ్యరేఖకు దక్షిణంగా వున్న అర్ధగోళాన్ని "దక్షిణార్ధ గోళం" అంటారు . దీనిలో గల 90 అక్షాంశాలను , దక్షిణ అక్షాంశాలు అంటారు .దక్షిణార్ధ గోళంలో ఆస్ట్రేలియా, అంటార్కిటికా ఖండాలు ఉన్నాయి.

🌲. **రేఖాంశాలు :** ప్రపంచ వ్యాప్తంగా ఖచ్చితమైన సమయ నిర్ధారణ కొరకు గ్లోబుపై నిలువుగా గీయబడిన 360 రేఖలను "రేఖాంశాలు "అంటారు . వీటినే మధ్యాహ్న రేఖలు అంటారు .

🌲.**గ్రీనిచ్ రేఖాంశం :** ఉత్తర దక్షిణ ధృవాల నుండి భూమిపై నిలువగా ప్రపంచానికి మధ్యగా గీయబడిన రేఖను 0 ° రేఖాంశం అంటారు . ఇది ఇంగ్లాండ్ దేశంలోని గ్రీనిచ్ ఖగోళ కేంద్రం గుండా పోతుంది . కావున దీనినే గ్రీనిచ్ రేఖాంశం అని కూడ అంటారు . దీనిని ప్రపంచ ప్రామాణిక రేఖాంశంగా గుర్తించారు .

Scanned with CamScanner













🌲. **తూర్పు లేదా పూర్వార్ధ గోళం :** గ్రీనిచ్ రేఖాంశానికి తూర్పున గల అర్ధగోళాన్ని తూర్పు లేదా పూర్వార్ధగోళం అంటారు. దీనిలో 180 రేఖాంశాలు గలవు. రేఖాంశాల పరంగా ఈ అర్ధగోళంలో ఆసియా, ఆస్ట్రేలియా

Scanned with CamScanner

ఖండాలు గలవు. ఆఫ్రికా పశ్చిమభాగాల గుండా గ్రీనిచ్ రేఖ పోతున్నది.

🌲.**పశ్చిమార్ధగోళం** : గ్రీనిచ్ రేఖాంశానికి పశ్చిమాన గల అర్ధగోళాన్ని" పశ్చిమార్ధగోళం" అంటారు. దీనిలో కూడా 180 రేఖాంశాలు గలవు. పశ్చిమార్ధగోళంలో ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు గలవు.

## 🌸🌸భారతదేశ ఉనికి 🌸🌸

భారతదేశం అక్షాంశాల పరంగా చూస్తే ఉత్తరార్ధగోళంలో 8° 4' ఉత్తర అక్షాంశం నుండి 37° 6' ఉత్తర అక్షాంశాల మధ్య ( 29 అక్షాంశాలలో ) విస్తరించి వుంది. భారతదేశం మధ్యగా 23 1 / 2 ° ఉత్తర అక్షాంశం అయిన కర్కట రేఖ పోవుచున్నది .

రేఖాంశాల పరంగా భారతదేశం తూర్పు లేదా పూర్వార్ధ గోళంలో 68 ° 7 ' నుండి 97 ° 25 ' తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి వుంది .

🌷**భారతప్రామాణికరేఖాంశం**🌷 : భారతదేశ ప్రామాణిక రేఖాంశం 82 1/2° లేదా 82° 30' తూర్పు

Scanned with CamScanner

రేఖాంశం. ఇది భారతదేశం యొక్క సమయాన్ని నిర్ధారిస్తుంది.

**కాల గణన** : భూమి తన చుట్టూ తాను తిరిగి రావడానికి అనగా 360 రేఖాంశాలు ఒకసారి తిరిగి రావటానికి సుమారుగా 24 గంటలు లేదా 24 x 60 = 1440 నిమషాలు సమయం పడుతుంది . అనగా ఒక రేఖాంశాన్ని దాటడానికి 4 నిమిషాల సమయం పడుతుంది . భూమి పశ్చిమం నుండి తూర్పుకి తిరుగుతుంది కావున తూర్పు అర్థ గోళం వారికి ముందుగా సూర్యోదయం అవుతుంది .

## భారతదేశ విస్తరణ - రాజకీయ విభాగాలు

ప్రపంచ భూభాగంలో భారతదేశ వైశాల్యం 2.47 % . మనది ప్రపంచంలో 7 వ పెద్ద దేశం . ఈ దేశంలో 28 రాష్ట్రములు , 8 కేంద్రపాలిత ప్రాంతాలు గలవు . దేశ వైశాల్యం 3,287,263 చ ॥ కి ॥మీ .

## భారతదేశ చిట్టచివరి ప్రాంతాలు

ఉత్తరాన : కిలిగ్ దావన్ పాస్ , జమ్మూ కాశ్మీరు .
దక్షిణాన : ప్రధాన భూభాగం అయితే -

కన్యాకుమారి , తమిళనాడు .

దక్షిణాన : ( సముద్ర జలాల్లో అయితే ) ఇందిరా పాయింట్ , అండమాన్ నికోబార్ దీవులు.

తూర్పున : అరుణాచల్ ప్రదేశ్ ,

పశ్చిమాన : గుజరాత్ లోని రాజ్ ఆఫ్ కచ్ .

🌹. భారతదేశం యొక్క ఉత్తర - దక్షిణ చిట్ట చివరి ప్రాంతాల మధ్య దూరం 3214 కి.మీ.🌹.తూర్పు - పడమరల మధ్య దూరం 2933 కి.మీ.🌹. దేశంలో వైశాల్యపరంగా పెద్ద రాష్ట్రం *రాజస్థాన్* చిన్నది *గోవా*.🌹. 17 రాష్ట్రాలకు 15200 కి.మీ. పొడవైన భూసరిహద్దు కలదు .🌹. సముద్ర తీర రేఖగాని విదేశి సరిహద్దు గాని లేని రాష్ట్రాలు 5. వీనిని "భూపరివేష్టిత" రాష్ట్రాలంటారు.

Scanned with CamScanner




**భారతదేశాన్ని మన పొరుగు దేశాలను వేరు చేస్తున్న సరిహద్దు రేఖలు.....**

**ఇండియా - పాకిస్తాన్ : రెడ్ క్లిఫ్ రేఖ**

**ఇండో - పాక్ -ఆఫ్ఘనిస్తాన్ : డ్యూరాండ్ రేఖ**

**ఇండియా - చైనా : మెక్మోహన్ రేఖ**

**ఇండియా - మయన్మార్ : పాట్ కాయ్ బమ్**

Scanned with CamScanner

పర్వతాలు

ఇండియా - శ్రీలంక : పాక్ జలసంధి

## 🌷🌷 భారతీయ నిమ్నోన్నతాలు 🌷🌷

మన దేశ వైశాల్యం 3 , 28 మిలియన్ల చ ॥ కి ॥మీ . ఇంత విశాలమైన భూభాగంలో అనేక ఎత్తు పల్లాలు గలవు. వీనినే నిమ్నోన్నతాలు లేదా భూభాగ రూపురేఖలు అంటారు . మనదేశ భూభాగాన్ని క్రింది పేర్కొన్న నైసర్గిక స్వరూపాలుగా వర్గీకరించవచ్చును.

1. హిమాలయాలు - ఇతర పర్వతశ్రేణులు

2 బృహత్ - ఉత్తర మైదానాలు ( గంగా - సింధు మైదానం )

3. గొప్ప భారతదేశపు ఎడారి ( థార్ ఎడారి )

4. ద్వీపకల్ప పీఠభూమి

5. తీరమైదానములు

6. దీవులు

## 🌹🌹 హిమాలయ పర్వతాలు 🌹🌹

Scanned with CamScanner

హిమాలయాలు భారతదేశానికి ఉత్తరాన జమ్మూకాశ్మీర్ రాష్ట్రం నుండి తూర్పున అరుణాచల్ ప్రదేశ్ వరకు సహజమైన రక్షణ కోట వలే అర్ధచంద్రాకారంగా విస్తరించి వున్నాయి . ఇవి 5 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణములో విస్తరించి వున్నాయి . ఇవి జమ్మూకాశ్మీరు నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకూ 2400 కి.మీ. ఉన్నాయి. ఇవి పాకిస్తాన్, ఇండియా, నేపాల్, చైనా, భూటాన్, మైన్మార్ దేశాలలో విస్తరించి ఉన్నాయని చెప్పవచ్చు.

## హిమాలయాల పుట్టుక

ప్రస్తుతం హిమాలయాలు గంగా సింధు మైదానం వున్న చోటు 6 కోట్ల సం||లకు పూర్వం టెథిస్ అనే సముద్రం వుండేది. అప్పట్లో టెథిస్ సముద్రానికి ఉత్తరంగా వున్న భూభాగాన్ని "అంగారా" భూభాగమని , టెథిస్ సముద్రానికి దక్షిణంగా ఈ భూభాగాన్ని "గోండ్వానా" భూభాగమని భూ విజ్ఞాన శాస్త్రజ్ఞులచే పిలవబడ్డాయి . వీరి అభిప్రాయం ప్రకారం మధ్య మహాయుగ కాలంలో , భూ అంతర్భాగంలో సంభవించిన సంపీడన బలాల వలన అంగారా భూభాగం , గోండ్వానా భూభాగాలు ఒక దానికి ఒకటి అభిముఖంగా కదలటం వలన టెథిస్

Scanned with CamScanner

సముద్రంలో నిక్షేపించబడిన అవక్షేప శైథిల్య పదార్థమంతా ముడతలు పడి ఆ ముడతలు పైకి లేవగా ఏర్పడిన పర్వతాలే హిమాలయాలు .

## హిమాలయాల ప్రాముఖ్యత

హిమాలయాలు అత్యంత ఎత్తైనవి. హిమాలయాలు ఇటీవల కాలములో ఏర్పడ్డాయి . కావున వినిని నవీన ముడుత పర్వతాలుగా పిలుస్తారు . ఇవి మన భారత దేశానికి ఉత్తరాన సహజ రక్షణ గోడ వలే వుండి ప్రాచీన కాలము నుండి నేటి వరకూ అనేక విదేశ దండయాత్రల నుండి రక్షిస్తున్నాయి . మరియు ఉత్తర ఆసియా నుండి వీచే చలిగాలులు నుండి రక్షణ కల్పిస్తున్నాయి . ఇచట కరిగే మంచువలన అనేక జీవనదులు ఏర్పడి మన దేశాన్ని సస్యశ్యామలం చేస్తున్నాయి . అత్యంత సారవంతమైన , భారతదేశపు ఉత్తర మైదానం హిమాలయ నదుల నిక్షేపాల వల్లనే ఏర్పడినది . నైరుతి ఋతుపవన వ్యవస్థ మన దేశాన్ని విడిచిపెట్టి పోకుండా ఇవి అడ్డగించి దేశాన్ని వర్షాభావ పరిస్థితుల నుండి రక్షిస్తున్నాయి . ఇచట గల అనేక ఔషధ మొక్కలు వ్యాధుల నివారిణిలుగా ఉపయోగపడుతున్నాయి హిమాలయాల్లో కొన్ని ప్రాంతాలు వేసవి విశ్రాంతి

Scanned with CamScanner

స్థావరాలుగా అభివృద్ధి చెంది విదేశీ పర్యాటకులను సైతం ఆకర్షించి విదేశి ! మారకద్రవ్యాన్ని సమకూరుస్తున్నాయి .

## 🍒🍒హిమాలయాల వర్గీకరణ 🍒🍒

ఎత్తును అనుసరించి హిమాలయ పర్వతాలను

3 సమాంతర శ్రేణులుగా విభజించవచ్చును . అవి

1. హిమాద్రి లేదా అత్యున్నత హిమాలయాలు

2 హిమాచల్ లేదా నిమ్న హిమాలయాలు

3. శివాలిక్ కొండలు లేదా బాహ్య హిమాలయాలు

## 1. హిమాద్రి లేదా అత్యున్నత హిమాలయాలు

హిమాలయ పర్వత శ్రేణులన్నింటిలోకి ఇది అత్యున్నతమైనది . ఇది జమ్మూకాశ్మీరు నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు అవిచ్ఛిన్నంగా విస్తరించి వుంది .

దీని సరాసరి ఎత్తు 6100 మీటర్లు . ఈ హిమాద్రిలోనే ప్రపంచంలోకెల్లా అత్యున్నత శిఖరాలున్నాయి . అవి ఎవరెస్ట్, K2, కాంచనగంగ, మకాలు, ధవళగిరి, మనస్లు, అన్నపూర్ణ, చో -ఓ -యూ, నంగ ప్రభాత్,

Scanned with CamScanner

నందాదేవి, నామ్చా బర్వా.

## 🍒. భారతదేశంలో కెల్లా ఎత్తైన శిఖరమేది ?

హిమాలయ పర్వతాలలో కెల్లా ఎత్తైన శిఖరం ఎవరెస్టు దీని ఎత్తు 8848 మీటర్లు . ఇది నేపాల్ లో వుంది .

రెండవ స్థానం K2 లేదా గాడ్విన్ అస్టిన్ -దీని ఎత్తు 8611 మీటర్లు . అయితే ఇది ప్రస్తుతం పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో వుంది .

3 వ స్థానం కాంచన గంగా పర్వతానిది -దీని ఎత్తు 8598 మీటర్లు . ఇది భారతదేశంలోని సిక్కిం రాష్ట్రంలో వుంది . కాబట్టి భారతదేశంలో కెల్లా ఎత్తైన శిఖరం కాంచనగంగ ,

ఎవరెస్ట్ శిఖరానికి స్థానికముగా అనేక పేర్లతో పిలుస్తున్నారు . అవి .

🌼. నేపాల్ - గౌరీశంకర్ 🌼. ఇండియా - సాగర్ మాత 🌼. టిబెట్-చమోలుంగ్మ 🌼. చైనా. . . . కోమోలుంగ్మ

## 2. హిమాచల్ లేదా నిమ్న హిమాలయాలు

హిమాద్రికి దక్షిణంగా హిమాచల్ పర్వత శ్రేణి కలదు .

Scanned with CamScanner

దీని వెడల్పు 60 నుండి 80 కి.మీ. ఎత్తు 1000 నుండి 4500 మీ . ఇవి హిమాద్రి వలే అవిచ్ఛిన్న శ్రేణులు గావు . వీనిలో అనేక విచ్ఛిన్న పర్వత వరసలు గలవు . అవి 1. పీర్ పంజల్ పర్వతశ్రేణి 2. నాగటిబ్బా శ్రేణి 3. మహాభారత్ 4. ముస్సోరి 5. దౌల్ ధార్ శ్రేణి. ఈ శ్రేణిలో ముఖ్యమైనది, పొడవైనది కాశ్మీర్లో గల పీరిపంజల్ శ్రేణి దీని పొడవు 400 కి.మీ. ఎత్తు 4,000 మీటర్లు. హిమాద్రి తో పోలిస్తే హిమాచల్ శ్రేణిలో చలి ప్రభావం తక్కువ ఉండడం వల్ల వేసవి విడిది స్థావరాలకు ప్రసిద్ధి చెందింది.

**వేసవి విడిది స్థావరాలు :** సిమ్లా, కులు, కాంగ్రా, కాశ్మీర్, చుంబీలోయ, నైనిటాల్, రాణి ఖేట్, డార్జిలింగ్, అల్మోరా మొదలైనవి.

ఆపిల్ పండ్ల కు ప్రసిద్ధి చెందిన కులు, కాంగ్రా లోయలు పీరి పంజల్ పర్వత శ్రేణి నైరుతి భాగమైన దౌల్ ధార్ పర్వతాల్లో గలవు.

**3. బాహ్య హిమాలయాలు లేదా శివాలిక్ కొండలు :** ఇవి హిమాచల్ పర్వతాలకు దక్షిణంగా జమ్మూ కాశ్మీరు నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకూ

Scanned with CamScanner

ఆవిచ్ఛిన్నంగా విస్తరించి వున్నాయి . దీని వెడల్పు హిమాచల్ ప్రదేశ్ లో 50 కి.మీ. అయితే అరుణాచల్ ప్రదేశ్ లో 15 కి.మీ. శివాలిక్ పర్వత శ్రేణి 500 మీటర్ల నుండి 1500 మీటర్ల వరకూ వుంది . ఇది వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలవబడుతున్నది . అవి

జమ్మూ - జమ్మూకొండలు

గోరఖ్పూర్ - దుద్వాశ్రేణులు

అరుణాచల్ ప్రదేశ్ -మిష్మి, దాఫ్లా , అబోర్

అస్సాం - కచార్

**డూన్స్ ( Doons ) :** హిమాచల్ పర్వతాలను , శివాలిక్ కొండలను వేరు చేస్తున్న సన్నని సమతల భూభాగం గల లోయలను డూన్స్అంటారు.

**ఉదాహరణ:** డెహ్రాడూన్ , ప్లాటిడూన్ -ఉత్తరాఖండ్ కోట్లీ డూన్ -జమ్మూ

**కనుమ :** పర్వతాలలో ప్రయాణించడానికి వీలుగా ఏర్పడిన సహజ రహదారి మార్గాలనే కనుమలంటారు .

**హిమాలయ పర్వతాల్లో గల ముఖ్యమైన**

Scanned with CamScanner

**కనుమలు పేర్లు :** కైబర్ - బోలాన్,కారాకోరం షిప్కిలా , బారా లాచాల, నాథూలా,థగ్లా , నితిలా , బొమిడిలా,బుర్జిలా , జోజిలా.

## భారతదేశపు గొప్ప బృహత్ మైదానాలు లేదా ఉత్తర మైదానాలు

ఈ మైదానాలు ఉత్తరాన గంగానది ముఖద్వారం నుండి సింధు నది ముఖద్వారం వరకు 3200 కి.మీ. పొడవునా పాకిస్తాన్ , భారత్ , బంగ్లాదేశ్ లలో వ్యాపించి వున్నాయి . మనదేశంలో ఈ మైదానం పశ్చిమాన రావి , సట్లేజ్ నదుల ఒడ్డు నుండి తూర్పున గంగా నదీ డెల్టా చివరి వరకు సుమారు 2400 కి.మీ. పొడవునా విస్తరించి వుంది . భారతదేశపు సగం జనాభా ఈ సారవంతమైన మైదానాల్లోనే నివశిస్తున్నారు . ఇచ్చట సారవంతమైన నేలలతో పాటు మంచి నీటి పారుదల సౌకర్యాలు వున్నందువలన ఇచ్చట ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా వుండును . ఇచ్చట గోధుమ , వరి , చెరకు , పప్పుదాన్యాలు , నూనెగింజెలు , జనుము వంటి పంటలు విస్తారముగా పండును . ఈ సమతల మైదానాలలో రవాణా

Scanned with CamScanner

సౌకర్యములు బాగా అభివృద్ధి చెందటం వలన అనేక పరిశ్రమలు గూడ ఇచ్చట నెలకొల్పబడ్డాయి .

## 🍒🍒మైదాన భూస్వరూపాలు🍒🍒

**భాబర్** : శివాలిక్ కొండల పాదాల వెంబడి గంగానది ఉపనదులచే నిక్షేపించబడిన గులకరాళ్ళతో గూడిన సచ్ఛిద్ర ప్రాంతాన్ని బాబర్ అంటారు .

**టెరాయి** : బాబరుకు దక్షిణంగా , అధిక చెమ్మతోను , దట్టమైన అడవులతోను వుండే చిత్తడి ప్రాంతాన్ని టెరాయి అంటారు .

**భంగర్** : టెరాయికి దక్షిణముగా ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండ్రు మైదానమును భంగర్ అంటారు .

**. ఖాదర్** : టెరాయికి దక్షిణముగా ఉత్తరప్రదేశ్ , బీహార్ , పశ్చిమ బెంగాల్ రాష్ట్రముల్లో ఇటీవల కాలంలో ఏర్పడిన ఒండ్రుమైదానాలను ఖాదర్ అంటారు .

**రే లేదా కల్లార్** : ఉత్తర ప్రదేశ్ , హర్యానా రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో గల పొడిగా వుండే

Scanned with CamScanner

చవుడు , లవణీయ స్ఫటికీయ భూ భాగాలను రే లేదా కల్లార్ అంటారు . ఇది నిస్సార మృత్తికలతో వ్యవసాయానికి అంతగా అనుకూలముగా లేవు.

**అంతర్వేది** : రెండు నదుల మధ్య ప్రాంతాన్ని అంతర్వేది అంటారు . పంజాబ్ , హర్యానా రాష్ట్రాల్లో సారవంతమైన అంతర్వేదులు అత్యధికంగా వున్నాయి .

## థార్ ఎడారి

ఇది ఆరావళి పర్వతాలకు వాయవ్యంగా వుంది . ఇది భారత ఉపఖండంలో అతి పెద్ద ఎడారి కావున దీనిని " భారతదేశపు గొప్ప ఎడారి " అంటారు . ఇది 2 లక్షల చ // కి // మీ // విస్తీర్ణంలో విస్తరించి వుంది . ఇది రాజస్థాన్ లో అధిక భాగం , హర్యానా , పాకిస్తాన్లలో కొద్ది భాగం విస్తరించి వుంది . ఇచ్చట వార్షిక వర్షపాతం చాలా తక్కువ 10 నుండి 50 సెం.మీ. వరకూ వుంటుంది . ముళ్లపొదల వంటి ఉద్భిజాలు అక్కడక్కడా కనిపిస్తాయి . ఇచ్చటి ఇసుక దిబ్బలు కొన్ని చోట్ల 150 మీటర్ల ఎత్తువరకూ వుండి ఎడారి ప్రాంతాన్ని అందంగా కనిపించేలా చేస్తాయి . రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో

Scanned with CamScanner

" లూనీ " నది ప్రధాన నదిగా వుంది . వర్షం కురిసేటప్పుడు ఇతర ప్రవాహాలు కనిపించి తరువాత ఇసుకలో అంతర్భాగం అవుతాయి . రాజస్థాన్ ఎడారి ప్రాంతంలోనే భారతదేశపు ప్రాచీన జనపదాలైన జోద్ పూర్ , బికనీర్ , జైసల్మీర్ వంటి నగరాలు వెలిసాయి . ఇచ్చటి ప్రజలు గొప్ప సంస్కృతి సంప్రదాయాలు గలవారు . దేశంలో అత్యంత పొడవైన ఇందిరాగాంధీ కాలువ ( 650 కిలో మీటర్లు ) థార్ ఎడారికి నీళ్లు అందిస్తోంది . దీని కారణంగా ఎడారి ప్రాంతంలో ఎన్నో హెక్టార్లు భూమి సాగులోకి వచ్చింది .

## ద్వీప కల్ప పీఠభూమి

**పీఠభూమి :** సముద్ర మట్టానికి ఎత్తులో వుండి దాదాపు సమతలంగా ఒక వైపు వాలు కలిగిన భూస్వరూపాన్ని పీఠభూమి అంటారు .

## ద్వీపకల్ప పీఠభూమి

బృహత్ మైదానాలకు దక్షిణంగా వుంది . 16 లక్షల చ // కి // మీ // వైశాల్యం గల ఈ పీఠభూమి దేశంలో అతిపెద్ద నైసర్గిక స్వరూపం . భూ విజ్ఞాన శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం భూమి లోపల నుండి జనించే ఊర్ధ్వజనిత

Scanned with CamScanner

బలాల వలన గోండ్వానా భూభాగంనకు చెందిన ఈ పురాతన భూభాగం సముద్రమట్టం కన్నా పైకి నెట్టబడి పీఠభూమిగా పిలవబడుతున్నది . దీని ఎత్తు 600 నుండి 900 మీటర్లు . ఇది త్రిభుజాకారంలో కలదు .

భారతదేశం యొక్క ఈ పీఠభూమిని నర్మదానది రెండుగా వేరు చేస్తుందని చెప్పవచ్చును అవి 1 ) నర్మదా నదికి ఉత్తరంగా వున్న మాల్వా పీఠభూమి . 2 ) నర్మదా నదికి దక్షిణంగా వున్న దక్కన్ పీఠభూమి .

🌲**మాల్వా పీఠభూమి** 🌲 ఇది వాయువ్యాన గల ఆరావళి పర్వతాలకు ( రాజస్తాన్ ) . వింధ్య పర్వతాలకు మధ్యగలదు . ఇది దక్షిణ రాజస్తాన్ , మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి వుంది .

🌲**మాల్వా పీఠభూమి**🌲తూర్పు చివరి భాగాలను,దక్షిణ ఉత్తరప్రదేశ్ లో స్థానికంగా బుందేల్ ఖండ్ , భాగల్ ఖండ్ ఉన్నత భూములని జార్ఖండ్ లో చోటా నాగపూర్ పీఠభూమి అని అంటారు .

🌲**ఆరావళి పర్వతాలు**🌲ఇవి భారతదేశంలో గల ప్రాచీన ముడత పర్వతాలు . ఆరావళి పర్వతాల్లో ఎత్తైన

Scanned with CamScanner

శిఖరం గురుశిఖర్ . దీని ఎత్తు 1722 మీటర్లు . ఇది మౌంట్ అబూలో గలదు . ఈ మౌంట్ అబూ పట్టణంలోనే ప్రసిద్ధి చెందిన జైనుల దిల్వాలా దేవాలయం గలదు .

## 🌲చోటా నాగపూర్ పీఠభూమి🌲

మాల్వాపీఠభూమి తూర్పు చివరి భాగాన్ని జార్ఖండ్ లో స్థానికంగా చోటానాగపూర్ పీఠభూమిగా పిలువబడుతున్నది . ఈ పీఠభూమిలో అపారమైన బొగ్గు , ఇనుము నిక్షేపాలు కలిగి వుండటం వలన ఇచట బొకారో , టాటా ఇనుము - ఉక్కు కర్మాగారాలు స్థాపించబడ్డాయి . ఈ పీఠభూమి బొగ్గు , ఇనుమే గాకుండా అనేక ఖనిజాలకు నిలయమై జర్మనీలోని రూర్ లోయను పోలి వున్నది , గావునా దీనిని *Rure of India* గా పిలుస్తున్నారు .

🌲 **దక్కన్ పీఠభూమి** 🌲ఇది అగ్ని పర్వత క్రియ వలన ఏర్పడినది . అగ్ని పర్వత ఉధ్బేధనం జరిగినపుడు చివరిగా లావా పటాలు ఒకదానిపై ఒకటి క్షితిజ సమాంతరంగా నిక్షేపించబడటం వలన దక్కన్ పీఠభూమి ఏర్పడింది . దీని ఎత్తు తూర్పున 300 మీటర్లు నుండి పశ్చిమాన 900 మీటర్లు వరకూ వునది .

Scanned with CamScanner

అనగా ఇది త్రిభుజాకారములో పశ్చిమ నుండి తూర్పుకి వాలి వున్నది . ఈ పీఠభూమి యొక్క వాయవ్య భాగాన్ని మరాఠా పీఠభూమి అని ఆగ్నేయ భాగాన్ని తెలంగాణా పీఠభూమి అని దక్షిణ భాగాన్ని కర్నాటక పీఠభూమి లేదా మైసూర్ పీఠభూమిలని పిలుస్తారు .

🌲సాత్పురా పర్వతాలు 🌲నర్మదా , తపతి నదీ లోయల మధ్య లావాతో ఏర్పడిన సాత్పురా పర్వతాలు గలవు . సాత్పురా పర్వతాలలో ఎత్తైన ప్రాంతం మధ్యప్రదేశ్ లోని ' పచ్ మరి ' వేసవి విశ్రాంతి స్థావరం .

సాత్పురా పర్వతాల ఉత్తర భాగాన్ని మహదేవ్ కొండలంటారు ( మధ్యప్రదేశ్ ) . సాత్పురా పర్వతాల దక్షిణ భాగాన్ని గర్విల ఘర్ కొండలంటారు . సాత్పురా పర్వతాల తూర్పు భాగాన్ని మైకేల్ పీఠభూమి అంటారు ( చత్తీష్ ఘడ్ ) . సాత్పురా పర్వతాల పశ్చిమ భాగాన్ని రాజ్ విప్లా కొండలంటారు .

🍎పశ్చిమ కనుమలు🍎ఇవి దక్కన్ పీఠభూమికి పశ్చిమాన మహారాష్ట్రలోని భాందేస్ నుండి దక్షిణాన కన్యాకుమారి వరకూ పశ్చిమతీరానికి సమాంతరంగా 1600 కి.మీ. పొడవునా అవిచ్ఛిన్నంగా వ్యాపించి

Scanned with CamScanner

వున్నాయి . పశ్చిమకనుమలను సహ్యాద్రి పర్వతాలని కూడా పిలుస్తారు . సహ్యాద్రి పర్వతాలు దక్షిణాన తమిళనాడులోగల నీలగిరి పర్వతాలతో గుడలూరు ( కడలూరు ) వద్ద కలుస్తున్నాయి.

**పశ్చిమ కనుమల్లో భాగమైన ముఖ్యమైన పర్వతాలు :** అన్నామలై కొండలు (కేరళ), నీలగిరి కొండలు (తమిళనాడు),బాబాబుడాన్ కొండలు (కర్నాటక), పళని కొండలు (తమిళనాడు), కార్డమం ( యాలకుల కొండలు ) కేరళ, తమిళనాడు.

దక్షిణ భారతదేశంలోకెల్లా ఎత్తైన అనైముడి శిఖరము అన్నామలై కొండల్లో గలదు . దీని ఎత్తు 2695 మీటర్లు . నీలగిరి పర్వతాల్లో ఎత్తైన శిఖరం దొడబెట్టా దీని ఎత్తు 2637 మీటర్లు . నీలగిరి పర్వతాల్లో ప్రముఖ వేసవి విశ్రాంతి స్థావరం ఊటీ లేదా ఉదకమండలం . ఈ పశ్చిమ కనుమల్లోనే భారతదేశంలోనే గొప్ప జలపాతం అయిన జోగ్ లేదా జెర్సొప్పా కర్నాటకలోని శరావతి నదిపై గలదు .

🍎**తూర్పు కనుమలు**🍎 దక్కన్ పీఠభూమికి తూర్పు సరిహద్దుగా తూర్పు కనుమలున్నాయి . ఇవి పశ్చిమ కనుమలంత దృఢంగా లేవు . ఇవి

Scanned with CamScanner

క్రమరహితంగా వున్న కొన్ని కొండల వరసలు . ఇవి తూర్పు తీరానికి సమాంతరంగా ఉత్తరాన చోటానాగపూర్ పీఠభూమితోను దక్షిణాన నీలగిరి కొండలతోను కలుస్తున్నాయి . తూర్పు కనుమల్లో ఎత్తైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం జిల్లాలోనిచింతపల్లికి దగ్గరలో గల అరోమకొండ . దీని ఎత్తు 1680 మీటర్లు తూర్పు కనుమలకు స్థానికముగా ఆంధ్రప్రదేశ్ లో అనేక పేర్లు గలవు . అవి

🌼. సింహాచలం కొండలు-( విశాఖపట్నం ), 🌼.పాపి కొండలు -( ఉభయ గోదావరి జిల్లాలు ), 🌼.నల్లమల కొండలు -( కర్నూలు ), 🌼.పాల కొండలు- ( కడప ), 🌼.వెలిగొండలు -( నెల్లూరు ),

🌼. శేషాచల కొండలు- ( చిత్తూరు )

🌹 🌹 తీర మైదానాలు 🌹 🌹 భారతదేశానికి 6100 కి.మీ. పొడవైన తీరరేఖ కలదు . పశ్చిమాన 5 రాష్ట్రాలకు అరేబియా సముద్రంతోను తూర్పున 4 రాష్ట్రాలకు బంగాళాఖాతంతోను సరిహద్దు కలిగి తీరమైదానాలు ఏర్పడ్డాయి . దీవులతో కలిపి భారతదేశపు తీరరేఖ పొడవు 7516 కి.మీ. దేశంలో

Scanned with CamScanner

పొడవైన తీరరేఖ గుజరాత్ రాష్ట్రంలోను ( 1214.7 కి.మీ. ) అతి తక్కువ తీరరేఖ గోవా రాష్ట్రంలోను ( 157.58 కి.మీ. ) కలవు .

## 🍒🍒పశ్చిమ తీరమైదానం🍒🍒

పశ్చిమ తీరమైదానం గుజరాత్ లోని రాణ్ ఆఫ్ కచ్ నుండి మొదలయి తమిళనాడులోని కన్యాకుమారి వరకు విస్తరించివుంది . పశ్చిమ కనుమలు అరేబియా వైపు చొచ్చుకు రావటం వలన పశ్చిమతీరమైదానం సన్నగా అసమానముగా అక్కడక్కడా కొండల భూభాగంతో విస్తరించి వుంది . పశ్చిమ తీరమైదానం స్థానికముగా వివిధ పేర్లతో పిలవబడుతున్నది .అవి గుజరాత్ తీరం,కొంకణ్ తీరం,కెనరా తీరం, మలబార్ తీరం. గజరాత్ తీరంలో గల రాణ్ ఆఫ్ కచ్ అనేది ఉప్పుతో కూడుకున్న సమతల మైదానం . కొంకణ్ తీరం గోవా నుండి డామన్ వరకు 500 కి.మీ. పొడవునా వున్నది . కొంకణ్ తీరమైదానంలో ప్రవహిస్తున్న ప్రధాన నది వైతరణి . కర్నాటకలోని కెనరా తీరంలో ప్రవహిస్తున్న ప్రధాన నది శరావతి . మలబార్ తీరం , కొంకణ్ కెనరా తీరాలతో పోలిస్తే కాస్త వెడల్పుగా వుండటమే గాకుండా సరస్సులు , వెనుక జలాలు , లాగూన్లతో కూడుకొని

Scanned with CamScanner

వుంది . ఇచట అష్టముడి , వెంబనాడ్ అనే ప్రముఖ సరస్సులు గలవు .

**తూర్పుతీర మైదానం** ఇది ఒడిస్సాలోని మహానది డెల్టా నుండి ప్రారంభమై తమిళనాడులోని కావేరి డెల్టా వరకూ విస్తరించి వుంది . మహానది గోదావరి కృష్ణా కావేరి నదులతో ఏర్పడిన తూర్పు తీరమైదానాలు చాలా సారవంతమైనవి . ఈ తీర ప్రాంత మైదానాలను స్థానికంగా వివిధ పేర్లతో పిలుస్తున్నారు . పశ్చిమ బెంగాల్ -వంగ తీరం, ఒడిస్సా - ఉత్కళ తీరం, ఆంధ్రప్రదేశ్ -సర్కార్ తీరం, తమిళనాడు -కోరమండల్ తీరం ఒడిస్సాలోని చిల్కా సరస్సు , ఆంధ్రప్రదేశ్ లోని కొల్లేరు , పులికాట్ సరస్సులు తూర్పు తీరంలో ముఖ్యమైన భౌగోళిక అంశాలు .

**దీవులు** మనదేశంలో రెండు ద్వీప సమూహాలు ఉన్నాయి అవి 1. బంగాళాఖాతంలోని అండమాన్ నికోబార్ దీవులు. 2. అరేబియా సముద్రం లోని లక్షదీవులు.

ఇతర దీవులు: రామేశ్వర ద్వీపం ఇండియా -శ్రీలంకల మధ్య కలదు మరియు శిలా ఉపరితలం గల పంబన్ దీవి కూడా మన్నార్ సింధూ శాఖకి సమీపంలో కలదు.

Scanned with CamScanner